# కేలి...



## తారక రామారావు

ఆనందరావు బదిలీ అయి క్రొత్తూరు వచ్చి, ఆఫీసులో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చాడు. ఇంకా ఉండేందుకు వసతి, భోజన సదుపాయాలు వెతుక్కోవాలి, గనుక, ఆ వివరాల సేకరణలో ఉండగానే ఆఫీసరు గారు పిలిపించారు.

ఖుద్దున వెళ్ళి ఆఫీసరు గారి ముందు హాజరయ్యాడు.

ఆఫీసరు గారి పేరు సుబ్బారావు. బంట్రోతుని ఆఫీసరు కుర్చీలో కూర్చో బెడితే, సుబ్బారావు లాగానే ఉంటాడు. మాసిన చొక్కా, చిరిగిన పాంటుతో, జుత్తుకు తైల సంస్కారం లేక, వెలిసిపోయిన కళ్ళేత చీరలా ఉంటుంది.

ఆనందరావును చూడగానే చిన్న నవ్వొకటి విసిరి, కూర్చోమని, బంట్రోతుని పిల్చి, కాఫీ తెమ్మని ఉత్తర్వులిచ్చి, కుర్చీలో జార గిలబడి "అయితే నీ పేరు ఆనందరావు అన్నమాట!" అన్నారు సుబ్బారావుగారు.

అయాచితంగా, ఆఫీసరు మర్యాద చేసే సరికి, ఆనందరావు కుదేలై, కొత్త పెళ్ళి కూతుర్లా కుర్చీలో కూలబడ్డాడు.

"పిల్లలెంతమంది?"

"ఇంకా పెళ్ళి కాలేదండీ?" అన్నాడు ఆనందరావు అపరాధం చేసిన వాడిలా!

"ఉ!" దీర్ఘంగా నిట్టూర్చి, ఈ వూళ్ళో, హోటళ్ళు గూడ లేవు ఎలా అవస్థ పడతావో?" అని జాలిపడి—"ఇక్కడ మిత్రులు, బంధువులు ఉన్నారా?" అనడిగారు.

"ఎవ్వరూ లేరండి?" అన్నాడు ఆనందరావు, ఆఫీసరు గారి ఆప్యాయతకు సంబర పడిపోయి!

"మరి ఎక్కడుంటావ్?"

ఆనందరావు దిగాలు పడిపోయి, తప్పు చేసిన వాడిలా ముఖం పెట్టి, "సామాను ఆఫీసులో పెట్టానండి. ఈ సాయంత్రం ఒక గంట ముందు వెళ్ళి, తమరు అనుమతిస్తే, గది వెతుక్కుంటాను సార్!" అన్నాడు.

సుబ్బారావు గారు 'చ్చొచ్చొ' అని జాలి పడి, ఆ పైన కుర్చీలో సరిగ్గా కూర్చొని, "చూడవోయ్ ఆనందరావు! నువ్వేం బెంగ పెట్టుకోకు! ఈ రాత్రికి మా ఇంట్లో ఉండు. ఏం? మా ఇంటి పక్కనే ఒక గది ఖాళీగా ఉందని విన్నాను. వాకబు చేసి, ఖాళీగా ఉంటే, అందులో చేరుదువు గాని!" అని అభయ హస్తం ఇచ్చారు.

ఆనందరావుకి ఇది కలో, నిజమో తెలియనంత ఆశ్చర్యమేసింది.

ఎందుకంటే, సుబ్బారావు అనబడే ఈ ఆఫీసరు కర్కోటకుడికి స్వయానా పెద్దన్న గారనీ, లంచాలు పుచ్చుకోవటంతో అఖండుడని డిపార్టుమెంటులో విపరీతమైన ఖ్యాతి. అలాంటి ఆఫీసరు దగ్గర పని చెయ్యటం కళ్ళు మూసుకుని గోతిలో దూకటమేనని కత్తిపీటతో నేక తెగ్గోసుకోవటము నని విన్నాడు. అది విన్నాక, వచ్చిన బదిలీ కాగితం పుచ్చుకుని క్రొత్తూరు పోవటమా లేక ఉద్యోగానికి నీళ్ళొదులుకొని. మళ్ళీ రోడ్ల మీద పడటమా అని సందిగ్ధ ఆరు రోజులు జుత్తు పీక్కుని లక్ష్యం తీరక డబల్ టైఫాయిడ్ వచ్చిన వాడిలా బాధపడుతున్న సమయంలో—

చిలక జోస్యం చెప్పించుకుంటే, ఉత్తరానికి ప్రయాణం మంచిదీ అని తేలింది.

మనసు రాయి చేసుకుని, క్రొత్తూరు వచ్చిన ఆనందరావు సుబ్బారావు గారి మంచితనం, ఆదరణ చూసి 'అయ్యా బాబోయ్! దేవుడి లాంటి మనిషిని దయ్యం అన్నదే లోకం' అని మనస్సులోనే తిట్టుకున్నాడు.

ఆ రాత్రి ఆనందరావు, సుబ్బారావు గారింట్లో మకాం వేశాడు. వేణ్ణీళ్ళ స్నానం, వేడివేడి అన్నం, గట్ట పెరుగు వేసుకుని తిని, ఆదమరచి నిద్ర పోయ్యాడు.

ఆ రోజు సుబ్బారావు గారు తమ ఇంటి పక్కనే ఉన్న గది ఇప్పించి, అంబులోకి ఆనందరావుని గృహ ప్రవేశం చేయించి, ఆ తరవాత తాపీగా కుర్చీలో బాసింపట్లు వేసుకుని అన్నాడు.

"చూడు ఆనందరావు! ఇక్కడ ఆఫీసులో అంతా దొంగవెధవలు! పని చెయ్యకుండా, పార్టీల దగ్గర డబ్బులు లాగుదామని చూస్తారు. నేను ఎక్కడైనా బాగని గానీ, ఆఫీసు పని విషయంలో అశ్రద్ధ గాని చేస్తే వూరుకోను. నిన్ను చూస్తే, నీ రికార్డు చూస్తే మంచి పని వాడివనీ, బుద్ధి మంతుడవనీ తోచింది. నాకు కావలసింది నీ లాంటి కుర్రవాళ్ళే బుద్ధిగా పని చెయ్యి! ఏమైనా సుఖా లుంటే నాతో ఇక్కడ చెప్పుకో. సాయం చేస్తాను. ఆఫీసులో మాత్రం నేను ఆఫీసరుని, నువ్వు.."

"చూస్తాను."

"అది గుర్తుంచుకో." అని కర్తవ్యం బోధిం

**చెరువులు కొనేవార్కి శుభవార్త**

రాజమండ్రి తాలూకా కోలమూరు గ్రామములో శ్రీనివాస్ ఫిష్ ఫారంలో ఉత్పత్తి అయిన చేప పిల్ల విత్తనములు గాని లేక కలకత్తా గంగానదిలో 15 కే. జి. ల చేపల నుండి బ్రీడ్ అయిన కట్లా (బొచ్చులు) రోహు (రాగుండీలు) మ్రిగాల (మోసులు) చేప విత్తనములు ఒక సంవత్సరమునకు మూడు కేజీలు గ్రోతు (పెరుగుదల) వచ్చే చేప పిల్లలు సరఫరా చేయబడును.

సరఫరా చేయువారు:
**సిహెచ్. శ్రీనివాసరావు,**
అన్నపూర్ణమ్మపేట, రాజమండ్రి—3
టెలిఫోన్ నెం. 4063



జీవనానికి మరింత కుతూహలాన్ని చేకూర్చి పెడుతుంది. ఒకాసా మీ శరీరంలో బలం, శక్తి తిరిగి సమకూర్చటానికి ఇందు శక్తివంతమైన 6 రసాయనిక పదార్థాలు, 6 ఖనిజములు, 10 అత్యావశ్యకమైన విటమినులు, అశ్వగంధ, యొహింబైన్ వంటి మొక్కల సారములు ఇమిడి వున్నాయి. ఒకాసా తీసుకోండి. జీవితం ఆనందమయమౌతుంది.

**ఇప్పుడు అనువైన కొత్త ప్యాక్‌లో**

**ఒకాసా**

పేరెన్నికగన్న అన్ని మందుల దుకాణాలలోనూ దొరుకుతుంది.
ఒకాసావారి ఉచిత పుస్తకంకోసం వ్రాయండి।
OKASA CO. PVT. LTD.
P.O.Box No. 396, Bombay-400 001.

037

చారు సుబ్బారావుగారు.

ఆయన చెప్పినట్లు ఆనందరావు వారితో పెద్ద దుప్పు మాదిరి, ఆఫీసులో పంచిన బల విత్తనుండాను, ఇంటి దగ్గర పెంపుడు జంతువులా గాను మెసలుకుని, సుబ్బారావు గారి అభిమానాన్ని పొంద గలిగాడు.

తీరిక వేళల్లో సుబ్బారావు గారు ఆనందరావుతో లోక విషయాలే గాక, సొంత విషయాలు కూడా చర్చించటమే గాక, ఆఫీసులో జరిగే కార్యకలాపాలు గూడా చర్చించేవారు. అప్పుడప్పుడు శెలవల్లో ఆనందరావుతో పేకాట గూడా ఆడి, తన విశాల హృదయాన్ని ప్రకటించు కున్నారు.

ఇలా కొన్నాళ్ళు జరిగింది.

ఒక రోజు సుబ్బారావుగారు ఆనందరావు దగ్గరకొచ్చి "ఆనందరావు, నువ్వో సాయం చెయ్యాలోయ్!" అని ప్రార్థించారు.

ఆనందరావు ఖంగారుగా చేతులు కట్టుకుని, "శెలవియ్యండి! మీ సేవకుణ్ణి" అన్న పోజులో నిలబడ్డాడు.

"మా మీనాక్షిని చూశావుగా! మా గారాబంగా పెంచానోయ్? మా అత్తగారి పేరే దానికి పెట్టాం. అందుకని అమ్మా అని గూడ పిలుస్తాలే. గారాబం లాగే, చదువు వంట బట్టలా. దానికి మెట్రిక్ పాసటం దానికి అసాధ్యమై పోయింది. అలా అని తెలివి తేటలు లేవా అంటే అమోఘంగా ఉన్నాయి. ఐపోతే, ఇప్పుడు ప్రైవేటు పెడదామా అని ఆలోచించి, నాకబు చెప్తే, సంటలం పంచాంగంలా ఒక గంట వచ్చి, వాగేసి పొద్యోకాలే గాని, పిల్లదానికి అక్షరం ముక్క వచ్చిందా అన్నది ఆలోచించే వాడు కనబడలా! దానా దీనా, దాని మెట్రిక్ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలా, ఎక్కడున్నావే గొంగళీ అంటే వేసిన చోటనే ఉన్నాట్టుట్లుగా ఉంది!" అని చెప్పటం ఆపారు సుబ్బారావు గారు.

ఆనందరావు అతి వినయంగా, ఆంజనేయుడిలా నిలబడే ఉన్నాడు కర్తవ్యం బోధ పడక!

సుబ్బారావు గారు నవ్వుతారు. ఆ నవ్వటం, ఎదటి వాడి కంట్లో ఉప్పు బోసి పన్నీరు చెక్క పెట్టినట్లు పరిశీవ్వుతారు. ఆ నవ్వు విలువ ఆఫీసులో అందరికే తెలుసు. ఇంటి దగ్గర నవ్వగా ఆనందరావు చూడటం ఇదే ప్రథమం. అందువల్ల అర్థం గాక నిలబడి పోయాడు.

"ఇంకా అర్థంగా లేదటోయ్! మా ఆవిడ అంది—ఆనందరావు బుద్ధిమంతుడు, ప్రయోజకుడు. పైగా మనతో కాపీ లేకుండా ... పోయాడు. అతగాడు సాయంకాలం మీనా కు ... పూర్తవుతుందీ అని. నాకు ఆవిడ సలహా నచ్చిందని వాడుకోవడం గిట్టదు. కాకపోతే, పిల్ల దాని ముఖం చూసి, భవిష్యత్తు ఆలోచించి.."

ఆనందరావు లంకలో సీతాదేవిని చూసిన హనుమంతుడిలా పొంగిపోయాడు.

"సార్! ఈ మాత్రం దానికింత ప్రియాంబుల్ (ఉపోద్ఘాతం) చెప్పటం దేనికి సార్! మీరు నా తండ్రిలాంటి వారు. ఆజ్ఞాపించండి, చేసేస్తాను. అమ్మాయిని మెట్రిక్ ప్యాసు చేయించేపూచీ నాది" అని వాగ్దానం, హామీ ప్రమాణం లాంటిది చేశాడు.

సుబ్బారావుగారు మెరిట్ ప్రమోషన్ వచ్చినంతగా సంతోషపడి ఆనందరావు భుజం తట్టి— "నాకు తెలుసోయ్. నా సెలెక్షన్ మీద నాకు నమ్మకముంది" అని పోబోతూ ఆగి "చూడు ఆనందరావ్! ఇందాక పొరపాటున నా తండ్రిలాంటివారనో ఏదో అన్నావ్. తప్పు. నీ లాంటి యోగ్యుడ్ని కన్న మా తండ్రి దొడ్డవాడు. అలాంటి వాళ్ళతో నన్ను పోల్చకు! అలా పిలవకు— ఏం?" అని చెప్పి వెళ్ళారు.

ఆనందరావు ఆ మర్రోజే మీనాక్షికి విద్యాభ్యాసం మొదలెట్టాడు. ఆరోజే ఆఫీసులో ఉన్న పై పోస్టులో తాత్కాలికంగా తనను ప్రమోట్ చెయ్యమని దరఖాస్తు పెట్టాడు.

మీనాక్షి డిబ్బరొట్టిలా ఉంటుంది. అంతేగాక బద్ధకం జాస్తి. ఆనందరావు తపస్సు చేసే వాడిలా రోజూ ఉదయమే స్నానం చేసి మీనాక్షి కోసం చూసే వాడు. అలా చూడగా చూడగా ఎనిమిది గంటల ప్రాంతాల ఒక పుస్తకము, ఒక కలం పుచ్చుకుని ఆవలిస్తూ వచ్చి కూర్చుని ఆనందరావు పుస్తకం తెరచి ఏ లెక్కో, పాఠమో మొదలెట్టే సరికి, "అబ్బ! మాష్టారూ... ఆ సినిమా చూశారా?... కంది పచ్చడిలో పేరిన నెయ్యి వేసుకు తింటే... పకోడీలు సద్ద పెరుగుతో నంజుకుతింటే...మాష్టారూ ఇవ్వాళ చదవ బుద్ధి వెయ్యటంలా... ఏదన్నా కథ చెప్పండి..." అని మీనాక్షి కూని రాగాలు తీసేది ఏరోజు కారోజు.

ఆనందరావుకి ఎగదీస్తే బ్రహ్మహత్య, దిగ దీస్తే గో హత్యలా తయారైంది పరిస్థితి. రోజులు గడిచే కొద్దీ మీనాక్షికి ఒక అక్షరం ముక్క వంటబట్టక పోగా ఆనందరావంటే భయం, భక్తీ పోయి చనువెక్కువైనాయి దానాదీనా. అథాటుగా వచ్చి కళ్ళు మూయ్యటం, ముద్దులు గుడుస్తూ మీద బడటం,... ఇలా మీనాక్షి ప్రవర్తించడంతో ఆనందరావు మరీ ఇరుకున బడ్డాడు.

వయసొచ్చిన ఆడపిల్ల ఒంటరిగా చేత జిక్కి నవ్విస్తుంటే, మడి కట్టు కన్యాకుర్చు రేందుకు ఆనందరావు బుష్యశృంగుడేం కాదు. రోజులు గడిచే కొద్దీ ఆనందరావుకి మీనాక్షంటే బెదురుపోయి, ఆస్థానంలో కించిత్తు ప్రేమ, అభిమానం కలిగాయి. ధైర్యమూ వచ్చింది. ఇలాంటి అవకాశం వదలకుండా ప్రేయసి తోటి వలపు మాధుర్యం చవి చూడాలనే ఉత్సాహమూ కలిగింది.

అటు మీనాక్షి చదువుకునే నెపంతో వస్తూ, వచ్చేప్పుడు తినేందుకు ఏదైనా తెచ్చేది. ఇద్దరూ ముసిముసి నవ్వులు కలబోసుకుని, చిరుసరసాలాడుకుంటూ ఉదయం, సాయంత్రం కాలక్షేపం చేయ సాగారు.

మధ్యలో మధ్య సుబ్బారావు గారు పండుగకు, పబ్బానికీ లేదా ఏదో నెపం తో ఆనందరావు ని భోజనానికి, కాఫీ ఫలహారాలకు పిలిచేవారు ఎప్పుడైనా. "ఏమోయ్! అమ్మాయిని నీ చేతిలో పెట్టాం! ఎలా ఆ కాస్త దాటిస్తావో!" అని అనేవారు. అప్పుడు మాత్రం ఆనందరావు నీపు మీద కాళ్ళ జెర్రి ప్రాకి

నట్లుండేది. ఆ తరవాత మళ్ళీ మీనాక్షి కంట బడగానే ఆనందరావులోని కళ్ళెం లేని గుర్రం రౌతులేని విధంగా గెంతేది.

ఆనందరావు ప్రమోషన్‌కై పెట్టుకున్న దరఖాస్తు మీద సుబ్బారావు అవునని, కాదని వ్రాయలేదు.

ఇంతలో—

ఒకరోజు సుబ్బారావు గారు సపరివారంగా సినిమా కెళ్ళారు. పరీక్షలు దగ్గరకొచ్చాయి చదువు పాడవుతుందని సినిమా కెళ్ళలేదు మీనాక్షి. సుబ్బారావు గారు రమ్మని బలవంత పెట్టలేదు.

ఆనందరావు ఆఫీసు నుంచి గది కొచ్చి స్నానం చేసే సరికి మీనాక్షి కొత్త పెళ్ళి కూతుర్లా తయారై వచ్చి, గది తలుపులు మూసేసి, "పాస్కరా!" అంటూ మీద బడ్డది.

ఆనందరావు లోని బ్రహ్మచారి పారిపోయాడు. పులి నరమాంసం రుచి చూసింది.

ఆ రోజు నుంచి ఆనందరావులో భయం, బెరుకు ప్రారంభమైనాయి. మీనాక్షి— ఏకాంతంగా దొరికితే. కోరిక పునశ్చరణ కోసం బుసలు పెట్టసాగింది. ఆ కోరికకు దాసుడైనాడు ఆనందరావు.

ఆఫీసులో సుబ్బారావు గారి ధుమధుమలు ఆనందరావు మీద ఎక్కువైనాయి. ఒకరోజు పబ్లిక్‌గా "మిస్టర్ ఆనందరావు! నీ వ్యవహారం బాగో లేదు. ఇలా అయితే, క్రమశిక్షణ చర్య తీసుకోక తప్పదు!' అని గూడ ఆనందరావును హెచ్చరించటం జరిగింది.

మంచినీళ్ళతో పాటు, చేప పిల్ల కడుపులోకి పోయినట్లుగా తయారైంది ఆనందరావు పరిస్థితి. దానికి తోడు మేనమామ పెళ్ళికి లగ్నాలు పెడుతున్నా నంటూ ఉత్తరాల మీద ఉత్తరాలు గుప్పిస్తున్నాడు.

సరిగ్గా ఆ సమయంలోనే ఒక రోజు మీనాక్షి ఏడుపూ, డోక్కోవటమూ, మీనాక్షి తల్లి కేకలూ వినబడ్డాయి ఆనందరావుకి. వళ్ళంతా చెమట పట్టేసింది. ఆనందరావుకి. ఏం చెయ్యాలో తోచలేదు. మీనాక్షి చాటుగా వచ్చి ఆనందరావుని వాటేసుకొని బావురుమని ఏడ్చి "మా వాళ్ళకు మన సంగతి తెలిసింది. మీరు అన్యాయం చేస్తే నుయ్యేగతి నాకు" అని ఏడ్చేసింది.

సుబ్బారావు గారు యముడిలా అప్పుడే వచ్చి, ఆనందరావుని. మీనాక్షినీ చూసి నరసింహావతారమెత్తి, ఏదో శపించబోయాడు.

సుబ్బారావు పాదాల మీద వాలిపోయి "తప్పయింది! మీరే శిక్ష వేసినా భరిస్తాను! మహాప్రభో" అని శరణు వేడాడు.

"ఆనందరావు! మీనాక్షిని ఎంతో గారాబంగా పెంచాను. ఏ కలెక్టరుకో, సినిమా యాక్టరుకో ఇద్దామని కలలు కన్నాను. నువ్వు మంచివాడిలా నటించి చదువు చెబుతానన్న మిషతో, అమాయకురాలి జీవితాన్ని నాశనం చేశావు. దాని బంగారు భవిష్యత్తు నాశనం చేశావు. నిన్ను ఏం చేసినా, నా కూతురు బ్రతుకు బాగు గాదు. అయిందేదో అయిపోయింది. దాని ప్రాప్తం అంతే! కష్టసుఖాలు తెలిసిన వాడివి కనుక నీకేం హాని చెయ్యను. దాన్ని పెళ్ళి చేసుకో!" అన్నారు సుబ్బారావుగారు.

ఆనందరావు అంగీకరించాడు విధిలేక!

* * *

ఆనందరావు పెళ్ళికి తల్లి, చెల్లెలు తప్ప మిగతా వాళ్ళు రాలా? ఆనందరావును తండ్రి పోయినప్పట్నించీ విద్యాబుద్ధులు చెప్పించి, పిల్లనిచ్చి, పెళ్ళి చెద్దామని కలలు కన్న మేనమామ, ఇతర బంధువులు ఆనందరావుని శపించారు—తిట్టారు.

కట్నం లేదు. లాంఛనాలు లేవు. కనీసం బ్యాండు మేళం గూడా లేకుండా ముక్తసరిగా మొక్కుబడిగా ఆనందరావుకీ, మీనాక్షికీ పెళ్ళి జరిగిపోయింది. పెళ్ళి రోజే ఆనందరావుకి ప్రమోషన్ వచ్చింది.

ఆనందరావునీ, మీనాక్షినీ గదిలోకి పంపారు. ఆనందరావుకి మేనమామ కూతురు గుర్తుకొచ్చింది. మేనమామ చేసిన సహాయం గుర్తుకొచ్చింది. బంధువులందర్నీ కాదనుకుని, దిబ్బరొట్టె లాంటి మీనాక్షి భార్యగా వచ్చినందుకూ, ఒక ముద్దూ ముచ్చటా లేకుండా పెళ్ళి అయినందుకూ దిగులు వేసి దుఃఖంతో నిద్రపట్టలా! మీనాక్షి మాత్రం పందికొక్కుని మింగిన చిన్నసైజు కొండచిలువలా ఆనందరావుని వాటేసుకు పడుకుంది.

అంతా మాటు మణిగాక సుబ్బారావుగారి నవ్వూ, ఆయన భార్య మాటలు వినబడ్డాయి.

"ఏమైనా మీరు అసాధ్యులండీ! బాగా పని పని ఆనందరావుని పట్టేసి, మీనాక్షి పెళ్ళి అయిందనిపించారు. లేకపోతే పదివేలు పోసినా, ఈ మాత్రం సంబంధం దొరకదు మనకి."

సుబ్బారావు భార్య మాటలకు నవ్వాడు మళ్ళీ.

ఆనందరావు ఏడవలేక, ఏడుపురాక మీనాక్షిని చూసి, ఎరను మింగి గాలానికి తగులుకున్న చేపలా ఉండిపోయాడు. *

# బొగడ చెట్టు కింద పంది

## డాక్టర్ మహీధర నళినీ మోహన్

బొగడ చెట్టు కింద జేరి
 రాలియున్న పండ్ల నేరి
తెగ బలిసిన పంది యొకటి
తీర్చుకొనియె తన ఆకటి.
 దట్టమైన చెట్టు నీడ
 పక్షులెల్ల జోలపాడ
 ఊరపంది మేను మరచి
 గుర్రు పెట్టె నోరు తెరచి
నిదుర లేచి నడుముకట్టి
పంది గట్టి ముట్టెపెట్టి
బొగడ చెటు వేళ్ళు తవ్వి
పోయసాగె ఒళ్ళు కొవ్వి
 చెట్టుమీద గోరువంక
 చూచి చూచి పంది వంక
 ఉండబట్టలేక ఇట్లు
 వేసె గట్టిగా చివాట్లు.
గోరువంక: "నిష్కారణ మేల నీవు
 చెట్టు మొదలు తవ్వుతావు?
 వేళ్ళు తెగిన చెట్టు చచ్చు
 నీకు దాన నేమి వచ్చు?"
పంది: నా దాటికి నిలువలేని
 ఎవ్వరికీ పనికిరాని
 పాడుచెట్టు బ్రతుకు నమ్మ
 చస్తే చచ్చింది లెమ్మ.
"ఎర్రనైన చిట్టి చిట్టి
పండ్లమీద మనసు పుట్టి
వచ్చుచుందు - వేనవేలు
పళ్లుంటే నాకు చాలు"
 మతిమాలిన పంది ఇట్లు
 అరచుట గమనించి చెట్టు
 మనసులోన కోపానల
 మణచుకొనుచు పలికె నిటుల.
బొగడచెట్టు: "విశ్వాసం లేనిదాన!
 బుద్ధిహీనమైనదాన!
 కడకు స్వంతలాభమైన
 నెరుగలేని పిచ్చిదాన!
"శిరసు పైకి త్రిప్పవేమి?
కళ్ళు తెరచి చూడవే ?
నీవు మెచ్చు పండ్లు సదా
నేనే కాయుచుందు గదా?
 "చెట్టక్కర లేదు గాని
 చెట్టునీడ కావాలా?
 తెలివి నీకు బోలేదుంది
 తెల్లమయ్యె నూరపంది!"
 * * *
శాస్త్రములను, శాస్త్రజ్ఞుల
దూరుచుందు రల్పజ్ఞులు
విజ్ఞుల శ్రమ ఫలము వారు
తినుచుండుట నెరుగలేరు. ★